## నూతన ఆలయ నిర్మాణానికి విరాళాలు

- రూ.70 లక్షల విరాళాలు ప్రకటించిన భక్తులు



కార్యక్రమంలో పాల్గొన్న పెద్దలు, భక్తులు

**యల్లనూరు, అక్టోబర్ 28 ప్రభాతవార్త**

మండలంలోని బొప్పేపల్లి గ్రామ సమీపంలోని ఓబులేసుస్వామి కోనలో నూతన ఆలయ నిర్మాణానికి మంగళవారం 15 గ్రామాలకు చెందిన భక్తులు ఆలయ ప్రాంగణంలో సమావేశాన్ని నిర్వహించారు. స్వామివారికి పూజా కార్యక్రమాల అనంతరం సమావేశంలో పెద్దలు మాట్లాడుతూ రోజురోజుకు ఆలయానికి భక్తుల సంఖ్య పెరుగుతోందని, పెళ్లిల్లు జరుపుకునే వారి సంఖ్య ఎక్కువగా ఉందని వసతులు లేక వారుకూడా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోందన్నారు. నూతన ఆలయ నిర్మాణంతో పాటు మౌలిక వసతులు ఏర్పాటు చేసేందుకు భక్తులు నిర్ణయించారు. ఈ సందర్భంగా కొందరు భక్తులు ఆలయ నిర్మాణానికి అందించే విరాళాలను కూడ అక్కడే ప్రకటించారు. ఇందులో అచ్యుతాపురం గ్రామానికి చెందిన రామచంద్రారెడ్డి 15 లక్షలు, యల్లనూరు గ్రామానికి చెందిన వాల్మీకి సంఘం నేతలు 15 లక్షలు, ధర్మవరం పట్టణానికి చెందిన టి.ఎస్.రామన్న కుమారుడు సంజీవ ఆయన భార్య రేణుకలు 10 లక్షలు, అలాగే తాడిపత్రి పట్టణానికి చెందిన ఆర్యవైశ్యులు ప్రతి కుటుంబం లక్ష రూపాయలు, మరి కొందరు వారికి తోచిన మొత్తంలో విరాళాలను ప్రకటించారు. నూతన ఆలయ నిర్మాణానికి శ్రీకారం చుట్టిన అచ్యుతాపురం గ్రామానికి చెందిన రామచంద్రారెడ్డి దంపతులను అలాగే యాల్లనూరు వాల్మీకి సంఘం నేతలను అక్కడికి వచ్చిన భక్తులు ఘనంగా సన్మానించారు.

## ప్రభుత్వ పాఠశాలలో వ్యాసరచన పోటీలు



వ్యాసరచన పోటీలలో పాల్గొన్న విద్యార్థులు

**యాడికి, అక్టోబర్ 28 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం భారత రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకొని ఉపాధ్యాయులు విద్యార్థులకు మంగళవారం వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఇందులో భాగంగా వక్తృత్వపు, క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో మండలంలోని ఆయా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. ప్రథమ స్థానంలో అనిల్‌కుమార్, ద్వితీయ స్థానంలో మంజుల, తృతీయ స్థానంలో ఉష ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు సీతారామాంజనేయులు తెలిపారు. తాడిపత్రి నియోజకవర్గం పోటీలలో ఈ విద్యార్థులు పాల్గొంటారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ధనలక్ష్మి, కోనఉప్పలపాడు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పెద్దన్న. కుల్లాయప్ప, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వైసిపి ఆధ్వర్యంలో రచ్చబండ కార్యక్రమం



రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

**యాడికి, అక్టోబర్ 28 ప్రభాతవార్త**

మండలంలోని తూట్రాళ్లపల్లి గ్రామంలో వైసిపి ఆధ్వర్యంలో రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించారు. వైకాపా అధ్యక్షులు, మాజీ సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పిలుపు మేరకు మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఆదేశాల మేరకు రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేట్ పరంను నిరసిస్తూ దాని వల్ల కలిగే నష్టాలను, పేద విద్యార్థులు పడే కష్టాలను ప్రజలకు వైకాపా మండల కన్వీనర్ ఎం.సంజీవరాయుడు వివరించారు. అనంతరం కోటి సంతకాల కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వైస్ సర్పంచ భర్త నాగేశ్వరరెడ్డి, కేశవరెడ్డి, ముత్యాలరెడ్డి, నారాయణరెడ్డి, పెద్దరంగస్వామి, కొండారెడ్డి, లక్ష్మిరెడ్డి, సత్యనారాయణరెడ్డి, వి.నారాయణరెడ్డి, చాకలి వెంకటప్ప, మంగల రామమోహన్, రామాంజినేయులు, నాగేష్, లక్ష్మి నారాయణమ్మ, వెంకటలక్ష్మి, లక్ష్మీదేవి, సుబహాన్, దాదా, రంగా, కులశేఖరరెడ్డి, గురప్ప, లక్ష్మినారాయణ, వీరభద్రయ్య, మల్లికార్జన, తదితరులు పాల్గొన్నారు.

## రైతు కుటుంబానికి చెక్కు పంపిణీ

**యల్లనూరు, అక్టోబర్ 28 ప్రభాతవార్త**



చెక్కు అందచేస్తున్న తహశీల్దార్ రాము

మండలంలోని లింగారెడ్డి పల్లి గ్రామానికి చెందిన గంగామహేశ్వర అనే రైతు 2015లో ఆత్మహత్య చేసుకున్నారు. ఆయన కుటుంబానికి ప్రభుత్వం నుండి రావాల్సిన మొత్తం రాక ఇబ్బందులు పడు తుంటే ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ సహకారంతో ఉన్నతాధికారులతో తహశీల్దార్ రాము మాట్లాడి వారికి రావాల్సిన 3.50 లక్షల రూపాయల చెక్కును మృతుని భార్య శివలక్ష్మమ్మకు తహశీల్దార్ రాము అందచేశారు.

## దేశాయి రెడ్డప్ప రెడ్డికి నివాళులు అర్పించిన చెరుకూరి గంగులయ్య

**తనకల్లు, అక్టోబర్ 28 ప్రభాతవార్త**



రెడ్డప్ప రెడ్డి పార్థివదేహం వద్ద నివాళులర్పిస్తున్న చెరుకూరి గంగులయ్య

తనకల్లు మండలం పరాకులవాండ్లపల్లికి చెందిన మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ దేశాయి రెడ్డప్ప రెడ్డి మృతి చెందారు. ఈ సందర్భంగా రెడ్డప్ప రెడ్డి పార్థివ దేహానికి ఎస్‌సి, ఎస్‌టి విజిలెన్స్ అండ్ మానిట రింగ్ కమిటీ సభ్యులు హెచ్‌ఆర్ సిసిఐ జిల్లా చైర్మన్ డాక్టర్ చెరుకూరి గంగులయ్య పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెడ్డప్ప రెడ్డి గొప్ప నీతి నిజాయితీపరుడని, విద్యావేత్త, పేదల పాలిట పెన్నిధి, ఒక్క రూపాయి ఆశించకుండా వందల మందికి ఉద్యోగ, ఉపాధి కల్పించిన వ్యక్తి రెడ్డప్ప రెడ్డిని కొనియాడారు. దేశాయి రెడ్డిపరెడ్డి 1983లో జిల్లా పరిషత్ చైర్మన్‌గా ఉన్నప్పుడు తనకల్లు మండలంలో చాలామందికి ఉపాధ్యాయులు పోస్టులు అందించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మానవ హక్కుల పరిరక్షణ సంస్థ జిల్లా జనరల్ సెక్రటరీ కోటకొండ కిష్టప్ప పాల్గొన్నారు.

## నివాళులు అర్పించిన కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్



రెడ్డప్ప రెడ్డి భౌతికకాయం వద్ద నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే వెంకటప్రసాద్

**తనకల్లు, అక్టోబర్ 28 ప్రభాతవార్త**

మాజీ జెడ్‌పిచైర్మన్ దేశాయి రెడ్డప్ప రెడ్డి అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ తనకల్లు మండలం పరాకులవాండ్లపల్లిలోని రెడ్డప్ప రెడ్డి స్వగృహానికి చేరుకుని ఆయన మృతదేహానికి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ జెడ్‌పి చైర్మన్, ఏడిసిసి బ్యాంక్ చైర్మన్‌గా పని చేసిన దేశాయి రెడ్డప్ప రెడ్డి మృతి చాలా బాధాకరమన్నారు. ఆయన జిల్లాలోనే మంచి పేరు ప్రఖ్యాతిగాంచినవారని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పేర్కొన్నారు. అంత్యక్రియలకు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.

## మొంథా తుఫాన్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఇఒఆర్‌డి

**అమడగూరు, అక్టోబర్ 28 ప్రభాతవార్త**

మొంథా తుఫాన్ పట్ల ప్రజలు అప్రమత్తంగా వుండాలని ఇఒఆర్‌డి రాజశేఖర్ ప్రజలకు అవగాహన కల్పించారు. అమడగూరు బస్టాండ్ పరిధిలో ఉన్న ప్రధాన రహదారుల్లో మంగళవారం ఇఒఆర్‌డి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొంథా తుఫాన్ పట్ల ఎంపిడిఒ కార్యాలయంలో హెల్ప్ లైన్ కంట్రోల్ రూం ఏర్పాటు చేశామన్నారు. తుఫాన్ వల్ల ఇళ్లు దెబ్బతింటే వెంటనే ఎంపిడిఒ కార్యాలయానికి తెలపాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు మమత, చంద్రశేఖర్, పారిశుధ్య కార్మికులు, ప్రజలు పాల్గొన్నారు.

## పోతుల సురేష్‌కు సన్మానం



సురేష్‌ను సన్మానిస్తున్న దృశ్యం

**అమడగూరు, అక్టోబర్ 28 ప్రభాతవార్త**

భారతీయ జనతా పార్టీ పోతుల సురేష్ పార్టీలో చేరిన సందర్భంగా మండలాల వారీగా బిజెపి కార్యకర్తలను మండల అధ్యక్షులు ప్రతి ఒక్కరిని కూడా కలవాలని మంగళవారం అమడగూరు మండలానికి రావడం జరిగింది. ఇందులో భాగంగా తుమ్మల పంచాయతీలో మండల అధ్యక్షులు రామిశెట్టి వేమనారాయణ ఆధ్వర్యంలో కొత్తపేట సురేష్ సేవలను గమనించి సన్మానం చేశారు. అనంతరం పలువురిని కలిశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు శ్రీనివాసులు, కలమూరి రామకృష్ణ, మండల యువ మోర్చా అధ్యక్షులు పురుషోత్తం, సందీప్. శ్రీనివాసులు, రమణారెడ్డి, గోపిశెట్టి శ్రీనివాసులు, జయరాం, తదితరులు పాల్గొన్నారు.

## సినిమా, టివి నటీనటులకు నంది అవార్డులు అందజేత



అవార్డులను అందచేస్తున్న బాణా నాగేశ్వర్‌రెడ్డి

**తాడిపత్రిటౌన్, అక్టోబర్ 28 ప్రభాతవార్త**

స్వాతి ఆర్ట్ క్రియేషన్స్ 30వ గోల్డెన్ స్క్రీన్ సినిమా, టివి నటీనటులకు నంది అవార్డులను బి.ఎన్.రెడ్డి ఫిలిమ్స్ అధినేత, ఏపి హెచ్‌ఎస్‌జి రాష్ట్ర కార్యదర్శి బాణా నాగేశ్వర్‌రెడ్డి అందచేశారు. హైదరాబాద్ సత్యసాయి నిగమం శ్రీనగర్ కాలనీలో రెండు తెలుగు రాష్ట్రాల సినిమా మరియు టివి సీరియల్ నటీ నటులకు వారి ప్రతిభను గుర్తించి స్వాతి ఆర్ట్ క్రియేషన్స్ 30వ గోల్డెన్ స్క్రీన్ అవార్డులను ఫౌండర్ చైర్మన్ కెవి,గిరిరాజు 30 సంవత్సరాలుగా ఇవ్వడం జరుగుతోంది. ఇందులో భాగంగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా, విశిష్ట అతిథులుగా బి.ఎన్.రెడ్డి ఫిలిమ్స్ అధినేత, ఆంధ్రప్రదేశ్ హిందుస్థాన్ స్కౌట్స్ అండ్ గైడ్స్ రాష్ట్ర కార్యదర్శి బాణా నాగేశ్వర్‌రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి శతాబ్ది టౌన్‌షిప్ ప్రైవేట్ లిమిటెడ్, కె.శ్రీనివాస్‌రెడ్డి, వాక్కృతి ఇన్ఫ్రా, ఎల్వి శేష్ కుమార్, దేవి జ్యువెలరీస్ గౌతం సహాయ సహకారాలు అందించినటువంటి వారు వచ్చిన అతిథులకు శాలువాలతో సన్మానించి మూవీ టీవీ నటీనటులను వేదిక మీదకి పిలిచి వారికి ముఖ్య అతిథి, విశిష్ట అతిథులతో నంది అవార్డులను, నిరుపేద వికలాంగులకు, చూపులేని వారికి, అనారోగ్యంతో బాధపడుతున్న వారికి 5 వేల రూపాయల నగదు అందచేశారు.

## టెక్‌లో యాంటీర్యాగింగ్‌పై అవగాహన




విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**తాడిపత్రిటౌన్, అక్టోబర్ 28 ప్రభాతవార్త**

పట్టణ సమీపంలోని తాడిపత్రి ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం యాంటీర్యాగింగ్, యాంటీ కరెప్షన్‌పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్ఐ హమీద్‌ఖాన్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన అవినీతి వల్ల జరిగే అనర్థాలు, ర్యాగింగ్ చేయడం వల్ల ఎటువంటి శిక్ష పడుతుందని ఆయన విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ సురేష్‌రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ ఇవి సుబ్బారెడ్డి, బోర్డ్ డైరెక్టర్ నిహారిక, డైరెక్టర్ కె.నటరాజేశ్వర్‌రెడ్డి, వైస్‌ప్రిన్సిపాల్ డాక్టర్ ఎంసి భానుప్రసాద్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూములను పరిరక్షించండి

ఎన్టీఆర్ విగ్రహంతో పాటు మిగతా విగ్రహాల ఏర్పాటుకు స్థలాల పరిశీలించిన ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర,,మాజీ మంత్రి డాక్టర్ పల్లె



విగ్రహాల ఏర్పాటుకు స్థలం పరిశీలిస్తున్న ఏమ్మెల్యే

**ఓబుళదేవరచెరువు, అక్టోబర్ 28, ప్రభాతవార్త**

నిరుపేదలకు ఉపయోగకరమైన ఇంటి నివాస స్థలాలను తక్షణం గుర్తించాలని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి రెవిన్యూ అధికారులకు సూచించారు. మండల కేంద్రంలోనీ మామిల్లకుంట్లపల్లి పంచాయతీలో ఉన్న ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూములతో పాటు గతంలో ప్రభుత్వం పేదలకు కేటాయించిన ఎన్టీఆర్ కాలనీ ప్రాంతాల్ని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి స్థానిక ప్రజాప్రతినిధులు, కూటమి పార్టీల నాయకులతో కలసి పలు ప్రభుత్వ స్థలాల ప్రాంతాలను మంగళవారం పరిశీలించారు. ఎన్టీఆర్ విగ్రహంతో పాటు వడ్డే ఓబన్న, శ్రీకృష్ణదేవరాయలు, యోగి వేమన తదితర విగ్రహాల ఏర్పాటుకు స్థలాలను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా అవసరాల కోసం ప్రభుత్వ భూములను గుర్తించి వాటిని సంరక్షించాలని రెవిన్యూ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఆర్ ఐ శ్రీనివాస్ రెడ్డి, స్థానిక కూటమి పార్టీల నాయకులు మండల కన్వీనర్ శెట్టి వారి జయచంద్ర, మాజీ జెడ్పీటీసీ పిట్టా ఓబుల్ రెడ్డి, ఓడిసి ప్రాథమిక సహకార సొసైటీ అధ్యక్షులు తుమ్మల మహబూబ్ బాషా, వడ్డెర కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ వలిపి శ్రీనివాసులు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు నిజాం ,కంచి సురేష్, మస్తానమ్మ, ఎంపీటీసీ శ్రీనివాసులు, బిజెపి మండల పార్టీ కన్వీనర్ వీరాంజనేయులు కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## విశ్వశాంతినగర్‌లో అధికారులు పర్యటన



విశ్వశాంతినగర్‌లో పర్యటించిన అధికారులు

**అనంతపురం రూరల్, అక్టోబర్ 28 ప్రభాతవార్త**

అనంత రూరల్ మండలం రుద్రంపేట పంచాయతీలోని వరుషపు నీరు చేరిన విశ్వశాంతి నగర్ లో మండల అధికారులు మంగళవారం రోజు పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీలో వర్షపు నీరు నిలువ ఉన్న ప్రాంతాలను పరిశీలించారు.అనంత అర్బన్ ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్ ఆదేశాల మేరకు విశ్వశాంతి నగర్ లోకి వరద నీరు రాకుండా.. ఇరిగేషన్, పంచాయతీ, ఆర్డబ్ల్యూఎస్ అధికారులతో కలిసి తగిన ప్రతిపాదనలను సిద్ధం చేసి పంపుతామని డి, డి ఓ నాగ శివలీలా ఎంపీడీవో దివాకర్ తెలిపారు. వరదలతో నిరాశ్రయులైన కుటుంబాలను వారు పరామర్శించారు. వరసకు నీరు వచ్చి చేరిన సమయంలో కాలనీ ప్రజలకు సచివాలయంలో ఆశ్రయం కల్పించి, భోజనం వసతి కల్పిశామని ఎంపీడీఓ దివాకర్, కక్కలపల్లి క్లస్టర్ గ్రేడ్ 1పంచాయతీ కార్యదర్శి యూ.హిదయతుల్లా తెలియజేశారు. వరదలతో ప్రజలు ఇబ్బందులు పడుతుంటే వెంటనే సచివాలయంలో సంప్రదించాలని ప్రజలకు అధికారులుతెలియజేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుగాలి పద్మావతి ఆదినారాయణ నాయక్ పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీలో సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు వనరులను పెంపొందించుకోవాలి

- డి డి ఓ, ఎంపీడీవో, డిప్యూటీ ఎంపీడీవో.






సమావేశంలో మాట్లాడుతున్న డి డి ఓ నాగ శివ లీల

**అనంతపురం రూరల్, అక్టోబర్ 28 ప్రభాతవార్త**

అనంత రూరల్ మండల పరిధిలోనిగ్రామపంచాయతీలల్లో అభివృద్ధి పనులు చేయడం కోసం కావలసిన వనరులను గ్రామసర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు పెంపొందించుకోవాలని డి డి ఓ నాగ శివ లీలలా, ఎంపీపీ వరలక్ష్మి ఈశ్వరయ్య, ఎంపీడీవో దివాకర్, డిప్యూటీ ఎంపీడీవో వెంకట నాయుడు తెలిపారు. మంగళవారం మండలపరిషత్, కార్యాలయంలో గ్రామ పంచాయతీ సొంత వనరుల పెంపుదల మీద రెండు రోజులపాటు గ్రామ సర్పంచులకు, పంచాయతీ కార్యదర్శులకు, డిజిటల్ అసిస్టెంట్లకు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు శిక్షణా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. శిక్షణా తరగతులలో భాగంగా మొదటి సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ లో పాల్గొని పంచాయతీలో ఏ విధంగా వనరులను పెంచుకోవచ్చని వివిధ అంశాలపై శిక్షణా ను ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ పంచాయతీలలో వివిధ పన్ను రూపంలోనూ, అదేవిధంగా గ్రామాలలో వనరులు వచ్చేవి ఏమి ఉన్నాయని పరిశీలించి వాటి వలన వనరులను పెంపొందించుకొని గ్రామాలలో అభివృద్ధి పనులు చేపట్టే బాధ్యత గ్రామ సర్పంచులకు, పంచాయతీ కార్యదర్శులకే ఉంటుందని కావున గ్రామాలలో ఏ విధంగా ఓనర్లు పెంపొందించుకోవాలని దానిపై సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు దృష్టి పెట్టాలన్నారు.ఈకార్యక్రమంలో సర్పంచులు కృష్ణయ్య, సావిత్రి శ్రీనివాసులు, ఆశాబి, పంచాయతీ కార్యదర్శులు హిదయతుల్లా, ప్రవీణ్ బాబు, బాబా ఫక్రుద్దీన్, మహమ్మద్ రఫీ, శ్రీధర్ రావు, సర్దార్ వలి, మల్లికార్జున, గోవిందరాజులు, పద్మావతి, హైమావతి, నరేంద్ర, గ్రేడ్ 4 కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సాయి గణేష్ దుకాణం పై త్వరలో చర్యలుతీసుకుంటాం

**అనంతపురం రూరల్, అక్టోబర్ 28 ప్రభాతవార్త**

అనంతపురం ఆర్టీసీ బస్టాండు సమీపములో కల శ్రీసాయి గణేష్ దుకాణం వారికి ఇటీవల కూడేరు మండలం కమ్మూరు కు చెందిన రైతు కు రసీదు ఇవ్వకపోవడం వల్ల షోకాజ్ నోటీసు జారీ చేయడంతో దీనికి శ్రీసాయి గణేష్ దుకాణం దారుడు షోకాజ్ నోటీసు కు సంజాయిషీ ఇవ్వడం జరిగిందని అయితే ఎరువు ల నియంత్రణ ఆదేశం 1985 ప్రకారం శ్రీసాయి గణేష్ దుకాణం పై తొందరలో చర్యలు తీసుకుంటామని వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు.

## పంటలు నష్టపోయిన రైతులకు ఇన్‌ఫుట్ సబ్సిడీ అందేలా చూడాలని వినతి



ఎమ్మెల్యేకు వినతిపత్రం అందచేస్తున్న బిజెపి నాయకులు

**పుట్లూరు, అక్టోబర్ 28 ప్రభాతవార్త**

ఈ ఏడాది ఖరీఫ్‌లో రైతులు సాగుచేసిన పంటలు వర్షాభావ పరిస్థితుల కారణంగా నష్టపోయిన రైతులకు ఇన్‌పుడ్ సబ్సిడీ అందేలా చూడాలని భారతీయ జనతా పార్టీ శింగనమల నియోజకవర్గం అసెంబ్లీ కో కన్వీనర్ కుందూ శ్రీనివాసులరెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీకి మంగళవారం వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాలు కురుస్తుండడంతో రబీ సాగుకు అనువైన వాతావరణం ఉందని కావున ప్రతి రైతుకు కావాల్సిన విత్తనాలు, ఎరువులు, క్రిమిసంహారక మందులు రైతు సేవా కేంద్రాల్లో అందుబాటులో ఉంచాలన్నారు. పుట్లూరు, యల్లనూరు, బుక్కరాయసముద్రం మండలాల్లో శనగపంట బాగా పండుతుందని కావునా ఆ మండలాల రైతులకు శనగ విత్తనాలు రైతు సేవా కేంద్రాల ద్వారా అందజేయాలని కోరారు. సుబ్బరాయసాగర్ నుండి నీటిని వదిలి పుట్లూరు మండలంలో ఉన్నటువంటి పుట్లూరు, కోమటికుంట్ల, గరుగుచింతలపల్లి చెరువులు, యల్లనూరులో ఉన్నటువంటి బొప్పేపల్లి చెరువును నింపాలని, యల్లనూరు మండలంలో గత పది సంవత్సరాల క్రితం తాడిపత్రి నుండి తిరుమలాపురం తిమ్మంపల్లి వరకు బస్సు సర్వీస్ ఉండేదని, ఈ సర్వీస్‌ను మరలా ప్రారంభించాలన్నారు. పుట్లూరు మండలంలో నిట్టూరు నుండి పుట్లూరుకు ఉన్న తాగునీరు కోమటికుంట్ల, గోపరాజుపల్లి వరకే వస్తున్నాయని బాలాపురం, చింతలపల్లి వరకు రావడం లేదని, నిట్టూర్‌లో 9 గంటల త్రీఫేస్ కరెంటు ఉంటున్నదని కావున నీరు మిగతా పల్లెలకు అందడం లేదన్నారు. అక్కడ 24 గంటలు త్రీఫేస్ కరెంట్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేను కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు లోమడ రాము, రామ్‌రెడ్డి, నరసింహారెడ్డి, గురజాల రాజశేఖర్‌రెడ్డి, మూల వెంకటసుబ్బయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వార్డు సమస్యలపై సమీక్ష



సమావేశమైన దృశ్యం

**తాడిపత్రిటౌన్, అక్టోబర్ 28 ప్రభాతవార్త**

ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి సూచనల మేరకు సంజీవనగర్-24 సచివాలయం సిబ్బందితో సచివాలయం సమస్యలు మరియు వార్డు సమస్యలపై మంగళవారం సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇన్‌చార్జ్ శ్రీకోట లక్ష్మిరెడ్డి, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## చాగల్లు నుండి పెన్నానదికి నీరు విడుదల

**తాడిపత్రిటౌన్, అక్టోబర్ 28 ప్రభాతవార్త**



నీటిని విడుదల చేస్తున్న దృశ్యం

పెద్దపప్పూరు మండలంలోని చాగల్లు రిజర్వాయర్ నుండి పెన్నానదికి 600 క్యూసెక్కుల నీటి విడుదల చేస్తున్నారు. చాగల్లు రిజర్వాయర్‌కు పైనుండి 700 క్యూసెక్కుల నీటి ప్రవాహం పెరగడంతో దిగువన ఉన్న పెన్నానదికి 600 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. కావున నదీ పరివాహక రైతులు జాగ్రత్త వహించాలని అధికారులు కోరుతున్నారు.

## సింగిల్ విండో నూతన చైర్మన్‌గా మెహర్ హుస్సేన్

**తాడిపత్రిటౌన్, అక్టోబర్ 28 ప్రభాతవార్త**

నందలపాడు సింగిల్ విండో నూతన చైర్మన్‌గా మెహర్ హుస్సేన్ (చిట్టీబాబు)ను ఎన్నుకున్నారు. డైరెక్టర్లుగా వెంకటనారాయణరెడ్డి (రాజారెడ్డి ). రాముడు. బాలుసుబ్రహ్మణం, రామచంద్ర. మెహర్ ప్రసాద్. రామిరెడ్డి. గోపాల్. రంగనాయకులు. హరనారాయణ. లక్ష్మయ్య.ఆడహాక్ కమిటీ గ ఎన్నుకోవడం జరిగింది

## వీరాంజనేయస్వామి దేవస్థానం భూమి పూజకు తరలిరండి

**అమడగూరు, అక్టోబర్ 28 ప్రభాతవార్త**

మండలంలోని పూలుకుంటపల్లి పంచాయతీ లోకాజుపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించే శ్రీవీరాంజనేయస్వామి దేవస్థానం భూమి పూజకు మండల వ్యాప్తంగా తరలిరావాలని ఆలయ నిర్మాణ దాత బోనాల ఇర్షాద్ కోరారు. లోకాజుపల్లి గ్రామస్తులు మంగళవారం మండల వ్యాప్తంగా కరపత్రాలను అందచేశారు. బెంగళూరు లాయర్ బోనాల ఇర్షాద్ శ్రీవీరాంజనేయస్వామి దేవాలయానికి మూడు లేదా నాలుగు కోట్లు అయినా తానే సొంతంగా భరించి దేవాలయం నిర్మాణం పనులు చేపట్టి ప్రతిష్ఠ చేపడతానని గ్రామస్తులకు మాట ఇచ్చారని గ్రామస్తులు తెలిపారు. తాను పుట్టింది ముస్లిం మైనారిటీ కుటుంబంలో అయినా తమ కుటుంబం చేసేది హిందూమతధర్మ ప్రచారం చేస్తున్నారని మండలంలోని వివిధ గ్రామ ప్రజలు వేల మంది ప్రజలు ఆశ్చర్యపోతున్నారని తామేన్నడు ఇలాంటి దైవ కార్యానికి గట్టి నిర్ణయం తీసుకున్న ముస్లిం ఇర్షాద్‌బాషా కుటుంబసభ్యులను ప్రతి హిందువు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. శుక్రవారం నిర్వహించే భూమిపూజలో పెద్దఎత్తున ప్రజలు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## రైతు సంఘం కార్యాలయంలో మండల మహాసభ




కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు

**తాడిపత్రిటౌన్, అక్టోబర్ 28 ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం 3 మండల మహాసభ మంగళవారం నిర్వహించారు. నూతన అధ్యక్ష కార్యదర్శులుగా జి.రాజారామిరెడ్డి కార్యదర్శి నాగరాజు అధ్యక్షుడుని ఎన్నుకోవడం జరిగింది. భవిష్యత్తు కర్తవ్యాలను తాడిపత్రి బ్రాంచ్ ఆయకట్టుకు నీరు వెంటనే ఇవ్వాలని, చాగల్లు, పెండేకల్లు రిజర్వాయర్ నుండి క్రింద ఉన్న ఆయకట్టు భూములకు వెంటనే కాలువలు తీసే విధంగా చర్యలు చేయాలని, ఈ రబి సీజన్‌కు శనగలు పంపిణీ వెంటనే చేయాలని. బంగారు రుణాలకు వడ్డీ మాత్రమే కట్టించుకునే రుణాలు రెన్యువల్ చేయాలని ఇన్సూరెన్స్ ఉచితంగా అమలు చేయాలని అనేక తీర్మానాలతో ఈరోజు కొత్త కార్యవర్గం ఎన్నుకోవడం జరిగింది. మొత్తం 20 మంది సభ్యులతో నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి హాజరయ్యారు.

## పంచాయితీ సొంత ఆదాయ వనరులపై శిక్షణ

**రామగిరి, అక్టోబర్ 28 ప్రభాతవార్త**



శిక్షణ ఇస్తున్న అధికారులు

పంచాయితీ సొంత ఆదాయ వనరులపై శిక్షణ కార్యక్రమాన్ని మంగళవారం రామగిరి మండల పరిషత్ కార్యాలయం లో నిర్వహించారు. శిక్షణ కార్యక్రమంలో ఎంపిడిఓ గంగావతి, రీసోర్స్ పర్సన్ రాజేంద్ర, పంచాయితీ సర్పంచులు, కార్యదర్శులు డిజిటల్ సహాయకులు, ఇంజినీరింగ్ సహాయకులకు శిక్షణ ఇచ్చారు. రెండు రోజులపాటు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా పంచాయితీకి ఆదాయవనరులు ఏ విధంగా సమకూర్చుకోవాలన్న అంశంపై తెలియజేశారు. గ్రామాల్లో ఇంటి పన్నులు, కొళాయి పను న్ను చెత్తతో సంపద తయారీ కేంద్రాలు, భవనాల అనుమతులు ప్రభుత్వ భూములలో చింత చెట్లు పెంపకం, సంతల వేలం తదితర వాటి నుంచి ఏ విధంగా ఆధ్యాయాలు సమకూర్చుకోవచ్చో తెలియజేశారు. గ్రామాలలో వీటిపై దృష్టి సారించి పంచాయితీ ఆధాయాన్ని పెంచేందుకు, అభివృద్ధి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శిలు ఇబ్రహీం, రామోజీ తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంప్

**బుక్కపట్నం, అక్టోబర్ 28, ప్రభాతవార్త**

బుక్కపట్నం శ్రీ సత్యసాయి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో గత 7 రోజులుగా నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంప్ పుట్టపర్తి అడ్వాన్స్ కర్ణాటక నాగేపల్లి నందు కార్యక్రమం నిర్వహించారు. చివరి రోజైన మంగళవారం విద్యార్థినీ విద్యార్థులతో ర్యాలీగా వెళ్లి ప్రజలతో జీఎస్టీ గురించి అడిగి తెలుసుకొని ప్రజలకు అవగాహన కల్పించారు. ఎన్ఎస్ఎస్ ముగింపు సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ మక్బూల్ హుస్సేన్ అధ్యక్షతన ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రిటైర్డ్ నవోదయ కళాశాల లెక్చరర్ కె లక్ష్మీనారాయణ రెడ్డి పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ గాంధీజీ చేసిన పోరాటాన్ని గురించి త్యాగాలను గురించి వివరించాడు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకొని మంచి ఉన్నత స్థానాల్లో ఉండాలని తెలియజేశారు. కె శ్రీనివాసులు మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంప్ యొక్క ప్రాధాన్యతను ప్రాముఖ్యతను గురించి తెలియజేశారు. డాక్టర్ వి.రజా మహమ్మద్ మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు ఈ స్పెషల్ క్యాంప్ దిగ్విజయంగా నిర్వహించినారని విద్యార్థులను మెచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ జి ఓబ్లేసు, వెంకట్ నారాయణ, నాగేంద్ర 50 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రంధాలయాన్ని తనిఖీ చేసిన ముఖ్యకార్యదర్శి

**ధర్మవరంటౌన్, అక్టోబరు 28 ప్రభాతవార్త**



రికార్డులను పరిశీలిస్తున్న ఆ సంస్థ ముఖ్యకార్యదర్శి రమ

ధర్మవరం శాఖా గ్రంధాలయాన్ని జిల్లా గ్రంధాలయ సంస్థ ముఖ్యకార్యదర్శి రమ మంగళవారం ఆకస్మికంగా తనిఖీచేశారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించారు. అనంతరం గ్రంధాలయ సెస్సు బకాలు గురించి అడిగితెలుసుకున్నారు. అలాగే ఎంత పాఠకులు సభ్యత్వ తీసుకున్నారని, ఇంకా పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రందాలయ అధికారిణి అంజలిసౌబాగ్యవతి, సిబ్బంది రాము, రికార్డు అసిస్టెంట్ గంగాదర్, ముకుంద,పాఠకులు పాల్గొన్నారు.

## మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్లకు ఉచిత గుర్తింపుకార్డుల పంపిణీ



ల్యాబ్ టెక్నీషియన్లకు ఉచిత గుర్తింపుకార్డులను పంపిణీచేస్తున్నదృశ్యం

**ధర్మవరంటౌన్, అక్టోబరు 28 ప్రభాతవార్త**

ధర్మవరం డివిజన్ మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ అసోసియేషన్ ఏర్పడిన సందర్భంగా పరిసరాల మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్లకు ఉచితగుర్తింపు కార్డులు పంపిణీచేశారు. ఈమేరకు మంగళవారం స్థానిక ఎన్జీఓహోంలో ముఖ్యఅతిదిగా హాజరైన అసోషియేషన్ జిల్లా అధ్యక్షుడు శెట్టిపి సూర్యప్రకాశిరెడ్డి 100 మందికి కార్డులను పంపిణీచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఉన్న ప్రతి ల్యాబ్ టెక్నీషియన్ సమస్యలు పరిష్కరించి ప్రతిల్యాబ్ టెక్నీషియన్లకు హెల్త్ ఇన్సూరెన్స్ తీసుకుని వస్తా మన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం డివిజన్ ప్రెసిడెంట్ అంజన్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ సయ్యద్, అశోక్ నాయక్, జనరల్ సెక్రటరీ మనోహర్, సెక్రటరీ రాజేశ్ కోశాధికారి చరణ్ తేజ, ఆర్గనైజేషన్ సెక్రటరీ కుళ్లాయప్పజాయింట్ సెక్రటరీ శ్యామ్, పవన్, ఈసీ మెంబర్స్ భరత్, మహేశ్వరి, జ్యోతి, చైతన్య, జిల్లా కార్యవర్గ సభ్యులు మల్లికార్జున.అబ్దుల్లా పాల్గొన్నారు.

## నియోజవర్గ అభివృద్ధికి 30 కోట్లు విడుదల

### డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి కృతజ్ఞతలు తెలిపిన పూల శివప్రసాద్

**కొత్తచెరువు అక్టోబర్ 28 ప్రభాతవార్త**



వ్యవసాయ మార్కెట్ యాడ్ చైర్మన్ పూల శివప్రసాద్.

శ్రీ భగవాన్ సత్యసాయి బాబా వారి శతజయంతి ఉత్సవాలలో భాగంగా మేనేజింగ్ ట్రస్టీ శ్రీ రత్నాకర్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ని. కలసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పుట్టపర్తి నియోజకవర్గ అభివృద్ధికి పంచాయతీరాజ్ శాఖ నుండి ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ 30 కోట్ల రూపాయలు విడుదల చేయడం జరిగింది. శతజయంతి ఉత్సవాలలో భాగంగా దేశ విదేశాల నుండి తరలివచ్చే లక్ష మంది భక్తాదులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా నూతన రోడ్లు ఏర్పాటుకు మరియు రోడ్ల మరమ్మతులు గాను పంచాయతీరాజ్ శాఖ నుండి నిధులు విడుదల చేయడం ఆనందనీయం. ఈ సందర్భంగా పుట్టపర్తి నియోజకవర్గ ప్రజల తరపున, సత్య సాయి బాబా వారి భక్తుల తరపున ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారికి పుట్టపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ పూల శివప్రసాద్ కృతజ్ఞతలు తెలియజేశారు.

## సింగిల్ విండో సొసైటీలో ఎరువులు, తార్పలిన్‌లు సిద్ధం

**అగళి, అక్టోబర్ 28 ప్రభాతవార్త**

అగళి సింగిల్ విండో సొసైటీలో రైతులకు అవసరమైన యూరియా, తార్పలిన్‌లు సిద్ధంగా ఉన్నాయని డైరెక్టర్ శివప్ప, సింగిల్ విండో అధికారి బోజన్న తెలిపారు. తార్పలిన్‌లు 300 వచ్చాయని, 30:18 సైజు కలవని 1900 ప్రకారం రైతులకు అందజేస్తామని తెలిపారు. అదే విధంగా అగళి సొసైటీకి 280 బస్తాల యూరియా సిద్ధంగా ఉందని, 280 ప్రకారం రవాణా ఖర్చులు చేర్చి పంపిణీ చేయడం జరుగుతుందని, దీనిని రైతన్నలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సబ్సిడి ధరలతో ఎరువులు, తార్పలిన్‌లు విక్రయిస్తున్నట్లు తెలిపారు.

## అఖిల భారత సివిల్ సర్వీసెస్ టోర్నమెంట్ – వాయిదా

**శ్రీ సత్య సాయి జిల్లా (వైద్యము) అక్టోబర్ 28 ప్రభాతవార్త:**

అఖిల భారత సివిల్ సర్వీసెస్ టోర్నమెంట్ 2024–25లో భాగంగా శ్రీ సత్య సాయి జిల్లా ప్రభుత్వ ఉద్యోగుల కొరకు అక్టోబర్ 30వ తేదీన ధర్మవరం మరియు పెనుకొండ వేదికలలో నిర్వహించాల్సిన జిల్లా స్థాయి క్రీడా ఎంపికలు వాయిదా వేయబడ్డాయి.రాష్ట్ర క్రీడా ప్రాధికార సమస్త, విజయవాడ వారు జారీ చేసిన తాజా సర్క్యులర్ ప్రకారం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకటించిన తుఫాను మరియు వాతావరణ హెచ్చరికల దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు జిల్లా క్రీడాభివృద్ధి శాఖ అధికారి ఉదయ్ బాస్కర్ తెలిపారు.సవరించిన తేదీలను త్వరలో ప్రకటించనున్నామని, పోటీదారులు ఈ విషయమై గమనించాలని ఆయన సూచించారు.

## నేడు సిద్దేశ్వర స్వామి కార్తీక పూజలో మాజీ ఎమ్మెల్సీ

**అమరాపురం అక్టోబర్ 28 ప్రభాతవార్త**

మండల పరిధిలోని పవిత్ర పుణ్యక్షేత్రమైన హేమావతి హింజేరు సిద్దేశ్వర స్వామి దేవాలయంలో బుధవారం టిడిపి కుటుంబ సభ్యులు ఏర్పాటుచేసిన కార్తీక మాస పూజలో మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఉదయం 9 గంటలకు పాల్గొంటారని మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ కృష్ణమూర్తి మండల ప్రధాన కార్యదర్శి నాగరాజు తెలిపారు . కావున అమరాపురం మండల తెలుగుదేశం బిజెపి జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు హాజరుకావాలని తెలియజేశారు

## గ్రామపంచాయతీలో నిధుల సమీకరణ పై శిక్షణ కార్యక్రమం

**అమరాపురం అక్టోబర్ 28 ప్రభాతవార్త**



అవగాహన కల్పిస్తున్న ఎంపీడీవో దృశ్యం

మండల కేంద్రమైన అమరాపురం ఎంపీడీవో కార్యాలయం నందు గ్రామ పంచాయతీలో నిధుల సమీకరణ పై శిక్షణ కార్యక్రమాన్ని ఎంపీడీవో రామారావు అధ్యక్షతన స్థానిక సర్పంచులు గ్రామ కార్యదర్శులు సచివాలయ డిజిటల్ అసిస్టెంట్లకు మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈఓఆర్డి సుధాకర్, మండల పరిపాలన అధికారి విశ్వేశ్వర ఆరాధ్య లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామ పంచాయతీలో సొంత వనరులను సమకూర్చుకోవడం కోసం 20 అంశాలతో కూడిన వివరాలను తెలియజేస్తూ పన్ను మరియు పన్నేతర విధానాల ద్వారా వనరులను సమకూర్చుకునే విధానాలను వివరించారు. గ్రామ పంచాయతీల అభివృద్ధి చెందాలంటే స్థానికంగా ఉన్న వనరుల ద్వారానే అభివృద్ధి చేసుకోవడానికి తమవంతు కృషి చేయాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు గోవిందప్ప, జితేంద్ర, ఈరన్న, గ్రామ కార్యదర్శులు ఈరన్న, నరేష్ బాబు, సురేష్, గౌరమ్మ, నాగవేణి డిజిటల్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు

## నూతన ఎస్ఐగా సుమన్

**అగళి, అక్టోబర్ 28 ప్రభాతవార్త**

అగళి పోలీస్‌స్టేషన్‌కు నూతన ఎస్ఐగా సుమన్‌ను నియమించారు. ఎస్పీ, డిఎస్పీల ఆదేశాల మేరకు మడకశిర పోలీస్‌స్టేషన్‌లో పనపి చేస్తున్న సుమన్ అగళి పోలీస్‌స్టేషన్‌కు బదిలీ అయ్యారు. అగళి పోలీస్‌స్టేషన్‌లో పని చేస్తున్న ఎస్ఐ వీరేష్‌ను రొళ్లకు బదిలీ చేశారు. సుమన్ మాట్లాడుతూ.. ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండి సేవలు అందిస్తామని తెలిపారు.

## గ్రామ పంచాయతీల ఆదాయ వనరులపై సచివాలయ ఉద్యోగులకు శిక్షణ..!




సర్పంచులకు మండల సచివాలయ ఉద్యోగులకు శిక్షణ అందిస్తున్న డి డి ఓ ఎంపీడీవో

**ధర్మవరం రూరల్ అక్టోబర్ 28 ప్రభాతవార్త**

మండల పరిషత్ కార్యాలయంలో రెండు రోజులపాటు జరగను న్న మండల స్థాయి స్వంత ఆదాయ వన రులుపై శిక్షణ కార్య క్రమాన్ని మంగళవా రం ఎంపీడీవో సాయి మనోహర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమానికి డివిజనల్ డెవలప్మెంట్ ఆఫీసర్ జనార్దన్ రావు హాజరయ్యారు మొదటిరోజు ప్రారంభించిన శిక్షణ కార్యక్రమని హాజరైన సర్పంచులు, పంచాయతీ అభివృద్ధి అధికారులు, డిజిటల్ అసిస్టెం ట్లు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు ఉద్దేశించి డిడిఓ ఎంపీడీవోలు మాట్లాడుతూ పన్నులు, ఫీజులు సక్రమంగా వసూలు చేయడం, వసూలు వివరాలను ప్రజా ప్రదర్శన బోర్డుపై ప్రదర్శించడం ద్వారా పారదర్శకతను పాటించడం వంటి అంశాలపై సూచనలు అందించారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 243 జి, 243 హెచ్ ప్రకారం పంచాయతీలకు కల్పించిన అధికారాలు, సీసీ చార్జెస్ వంటి అంశాలపై వివరంగా తెలిపారు ఆర్గానిక్ కిచెన్ గార్డెన్, సోక్ పిట్స్ వంటి వినూత్న కార్యక్రమాలతో పాటు, గ్రామ స్థాయిలో పిల్లల పార్కులు, షాపింగ్ కాంప్లెక్స్‌లు, కమ్యూనిటీ సెంటర్లు వంటి ప్రాజెక్టులను అభివృద్ధి చేయడం ద్వారా గ్రామ పంచాయతీల స్వంత ఆదాయ వనరులను పెంపొందించుకోవచ్చని తెలిపారు. గ్రామ పంచాయతీలు ఆర్థికంగా స్వయం సమృద్ధిగా మారేందుకు స్థానిక వనరుల సమర్థ వినియోగం, ప్రణాళికా దృష్టితో ఆదాయ వనరుల పెంపు అవసరమని, అధికారులు ప్రాధాన్యతతో ఉండాలన్నారు. అదేవిధంగా, జాతీయ గ్రామీణ ఉపాధిహామీపథకం పనులను ఈ అభివృద్ధి కార్యక్రమాలతో అనుసంధానం చేయడం ద్వారా గ్రామ స్థాయి అభివృద్ధిని మరింతవేగవంతం చేయవచ్చని అధికారులు సూచించారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో వెంకటేష్ చౌదరి, పరిపాలన అధికారి అబ్దుల్ నవి,సర్పంచులు, గ్రామ పంచాయతీ ఉద్యోగులు పాల్గొన్నారు.

## మండల స్థాయిలో అండర్ 14 17 బాల బాలికల ప్రతిభ



రన్నర్లు విన్నర్ లతో ఎంఈఓ అరుణమ్మ, హెచ్ఎం ప్రసన్నలక్ష్మి, పీడీలు.

**కనగానపల్లి అక్టోబర్ 28 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల నందు మంగళవారం యస్‌జిఎఫ్ అండర్ 14,17 బాలబాలికల మండలస్థాయిపోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాశాఖ అధికారులు కె.అరుణమ్మ,శ్రీదేవిలు పాల్గొన్నారు.ఖోఖో అండర్ 14,17గేమ్‌లో కనగానపల్లి జడ్పీ హైస్కూల్ విద్యార్థులు విన్నర్ గా నిలిచారు. అలాగే కబడ్డీ నందు కనగానపల్లి మోడల్ స్కూల్ విద్యార్థులు విన్నర్స్ గా నిలిచారు. అథ్లెటిక్ నందు కనగానపల్లి కేజీబీవి విద్యార్థునులు, తగరకుంట, మద్దులచెరువు జడ్పీ హైస్కూల్ విద్యార్థులు అలాగే వాలీబాల్ నందు జడ్పీ హైస్కూల్ వేపకుంట, జడ్పీహైస్కూల్ మామిళ్ళపల్లి విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ రవికిరణ్, హైస్కూల్ హెచ్ఎం ప్రసన్న లక్ష్మి ,పిడి ఫిజికల్ డైరెక్టర్ బొగ్గు రమేష్, శివారెడ్డి, రాగేష్, మాధవరాజు, గురుప్రియ, మాధవ్ విద్యార్థినులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అప్పుల బాధ తాళలేక భార్యాభర్తలు ఆత్మహత్యాయత్నం..

### పండ్ల వ్యాపారంలో నష్టం గడువు ఇవ్వమని అడిగినా నిరాకరణ..

### ఇంటి వద్ద బైటాయించి డిమాండ్..

**మడకశిర టౌన్ అక్టోబర్ 28 ప్రభాతవార్త**





ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న మారెక్క, కాంతరాజు

పండ్ల వ్యాపారంలో నష్టం రావడంతో ఇవ్వాల్సిన అప్పు ఇవ్వలేని పరిస్థితుల్లో అప్పు ధారులు ఇంటి వద్ద బైటాయించి డిమాండ్ చేస్తున్న నేపథ్యంలో విధిలేని పరిస్థితిలో భార్యాభర్తలు ఆత్మహత్యయత్నంకు పాల్పడిన సంఘటన గుడిబండ మండలం దేవర హట్టి గ్రామంలో చోటుచేసుకుంది ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి .దేవర హట్టి గ్రామానికి చెందిన మా రెక్క,కాంతా రాజు దంపతులు బెంగళూరులో పండ్ల వ్యాపారం చేస్తున్నారు. కర్బూజా పండ్లను కళ్యాణ్ దుర్గం కు చెందిన పాపిరెడ్డి, తిమ్మారెడ్డి, రామంజి తదితర టెంపో వాహనదారులు సరఫరా చేసేవాళ్లు ఖిఖివారికి ఈ దంపతులు 80 లక్షల రూపాయలు ఇవ్వాలని రెండు రోజులుగా పాతిరెడ్డి తిమ్మారెడ్డి రామాంజి తదితరులు వేధిస్తుండడంతో అందులోనూ రెండు రోజుల క్రితం కారులో కాంతరాజును తీసుకొని వెళ్లడంతో కుటుంబ సభ్యులు భయపడి గుడిబండ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు కూడా చేశారు .రెండు రోజులగా ఇంటివద్దె అనేక మందిని తీసుకొని వచ్చి డబ్బు డిమాండ్ చేయడంతో కొంత సమయం ఇవ్వాలని వేడుకొన్నా ఇవ్వకపోవడంతో విధి లేని పరిస్థితుల్లో పురుగుమందును సేవించి ఆత్మహత్యాయత్నానికి పాల్పడాల్సిన పరిస్థితి ఏర్పడిందని బాధిత కుటుంబ సభ్యులు పేర్కొంటున్నారు.ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సందర్భంగా గ్రహించిన గ్రామస్తులు మడకశిర ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొని వచ్చి చికిత్స అందించారు.మారెక్క విలేకరులతో మాట్లాడుతూ తాము కూడా బెంగళూరులో కోటి రూపాయలకు పైగా పండ్ల వ్యాపారులకు అప్పు ఇచ్చామని ఈ వర్షాభావ పరిస్థితుల వల్ల కొంత నష్టం వాటిల్లిందని ఆరు నెలల సమయం కావాలని వేడుకొన్న సమయం ఇవ్వకపోగా తమ ఇంటి వద్ద గుంపుగా వచ్చి తిష్ట వేసి వేధిస్తున్నారని ఆ వేధింపులకు తాళలేకనే ఈ ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డామని ఆమె వాపోయారు. తన మాంగల్యాన్ని సైతం అమ్మి వారికి డబ్బు కట్టానని కొంత సమయం ఇచ్చి ఉంటే వారు డబ్బు వసూలు చేసి ఇచ్చేవారేమని వారి వేధింపులు తాళలేక అందులోనూ తన భర్తను మాట్లాడుదాము రా అని కారులో తీసుకెళ్ళి బెదిరించారని దాంతో నా భర్త భయపడి ఆత్మహత్య చేసుకోవాలని నిర్ణయించి ఇద్దరు కలిసి పురుగుల మందు సేవించామని ఆవేదనతో తెలిపారు వారి వద్ద నుంచి పండ్లు కొనుగోలు చేసి తాము కూడా బెంగళూరులోని వ్యాపారస్తులకు ఇచ్చామని వారి నుంచి రావడం ఆలస్యమైన నేపథ్యంలోనే వీరికి ఇవ్వలేకపోతున్నామని ఆమె తెలిపారు సమయం ఇస్తే వారి అప్పులు చెల్లిస్తామని కూడా ఆమె పేర్కొన్నారు.

## తుఫాను ప్రభావం నుంచి... పంటల రక్షణ పై రైతులకు అవగాహన

### కొండాపురం, మల్లాపల్లి గ్రామాల్లో పర్యటించిన వ్యవసాయ శాఖ శాస్త్రవేత్తలు.

**గోరంట్ల అక్టోబర్ 28 ప్రభాతవార్త**



పొలాల్లో రైతులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం



రైతులకు పలు సూచనలు తెలియజేస్తున్న శాస్త్రవేత్తలు.

ప్రస్తుతం రాబోతున్న తుఫాను ప్రభావం వల్ల పొలాల్లో సాగుతున్న పంటలను ఎలా రక్షించుకోవాలన్నా వాటి పై వ్యవసాయ శాఖ శాస్త్రవేత్తలు మంగళవారం మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించి రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మండలంలోని కొండాపురం మరియు మల్లపల్లి గ్రామ పొలాల్లో రైతులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి వారికి తుఫాను ప్రభావం నుంచి పంటలను ఎలా కాపాడుకోవాలి అనే వాటిపై వివరించారు.ప్రస్తుత పంటలు లో చేపట్టవలసిన తుఫాను ముందు జాగ్రత్త చర్యలు ఈ కార్యక్రమంలో వ్యవసాయ పరిశోధనా స్థానం కదిరి ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ఎం శ్రీనివాస చారి మరియు శాస్త్రవేత్త డాక్టర్ ఎన్ రమేష్ నాయక్ ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ కే రామసుబ్బయ్య వ్యవసాయ సహాయ సంచాలకులు జి కృష్ణయ్య మండల వ్యవసాయ అధికారులు గోరంట్ల మరియు చిలమతూరు మండలాలు వ్యవసాయ విస్తరణ అధికారులు మరియు వ్యవసాయ అసిస్టెంట్లు పాల్గొన్నారు. ప్రస్తుతము తుఫాను కారణంగా వివిధ పంటల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు రైతులకు తెలియజేయడమైనది ముఖ్యంగా అధిక వర్షాలకు పొలంలో నీళ్ల నిలిచినట్లయితే బయటకు తీసివేయవలెను 24 గంటలు కంది పంట నీళ్ల నిలబడటం అట్లయితే కంది చనిపోవడం జరుగుతుంది కావున దీని నివారణకు వెంటనే నీటిని తీసివేయవలెను అధిక తేమ ఉన్నప్పుడు పోషకాలు లభ్యం కాక మొక్క ఎదుగుదల క్షీణించును కావున పైపాటుగా ఎరువులు వేయవలెను అంతేకాకుండా పైపాటుగా పొటాషియం నైట్రేట్ ఐదు గ్రాములు లీటర్ ఇంటికి లేదా మూడు పంతొమ్మిదిలో ఐదు గ్రాములు లీటర్ నీటికి కలిపి పిచికారి చేయవలెను వంట కోత దశకు వచ్చినప్పుడు వర్షాలు ఆగిపోయేంతవరకు ఎటువంటి పరిస్థితుల్లోన కోయరాదు కంది పంట ప్రస్తుతం మొగ్గ దశలో వేప నూనె 5 మిల్లీమీటర్లు కలిపి పిచికారి చేయవలెను పూత సమయంలో క్లోరోఫైర్పాస్ 2.5 ద్ధ నీటి కలిపి పిచికారి చేయవలెను మొక్కజొన్నలో కత్తెర పురుగు నివారణకు ఇమామెక్టిన్ బెంజేట్ పాయింట్ త్రీ గ్రామ్స్ లెటర్ నీటి కల్పి పిచికారి చేయవలెను.ఈ కార్యక్రమంలో రైతులు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి ఆటల పోటీలకు రిషి పాఠశాల విద్యార్థులు ఎంపిక..!




ఆటల పోటీలకు ఎంపికైన విద్యార్థులతో పాఠశాల యాజమాన్యం

**ధర్మవరం రూరల్ అక్టోబర్ 28 ప్రభాతవార్త**

జిల్లా స్థాయి ఆటల పోటీలకు పట్టణంలోని రుషి పాఠశాల విద్యార్థులు ఎంపిక కావడం జరిగిందని ప్రిన్సిపాల్ కరణ్ స్వరూప సింగ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల స్థాయి ఆటల పోటీలలో గెలుపొంది జిల్లా స్థాయి ఆటల పోటీలకు ఎంపిక కావడంజరిగిందన్నారు విద్యార్థులకు క్రీడల యొక్క ప్రాముఖ్యతను తెలుపుతూ చదువుతోపాటు ఆటలు ఆడటం వల్ల వచ్చే ఆరోగ్య ప్రయోజనాలు విద్యార్థులకు తెలిపారు. జిల్లాస్థాయిలో ఆడబోవు పలు ఆటల పోటీల్లో ఎంపికైన విద్యార్థులు తమ ప్రతిభను చాటి పాఠశాలకు మంచి పేరు తీసుకు రాగలరని ఆమె విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ కళ్యాణి ,ఏవో రంగారెడ్డి, పి ఈ టి గణేష్, ముత్తు, పాఠశాల ఉపాధ్యాయ బృందం తోటి విద్యార్థులు అభినందన శుభాకాంక్షలు ఎంపికైన వారికి తెలియజేశారు.

## మంత్రి పయ్యావుల కేశవ్ ఆదేశాలతో సమగ్ర విచారణ..!

### -పట్టణంలో భారీ వర్షానికి నీట మునిగిన చేనేత మగ్గాల పరిశీలన

### -నివేదిక తయారు చేస్తున్న చేనేత జౌళి, రెవెన్యూ అధికారులు

**ఉరవకొండ, అక్టోబర్ 28 ప్రభాతవార్త**



ఉరవకొండలో భారీ వర్షాలకు నీటమునిగిన చేతనే మగ్గాలను పరిశీలిస్తున్న అధికారులు



చేనేత కార్మికుడితో ఆరా తీస్తున్న దృశ్యం

భారీ వర్షాలకు నీట మునిగిన మగ్గాలను గుర్తించి జరిగిన నష్టాన్ని అంచనా వేయడానికిగాను రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ఆదేశాలతో మంగళవారం ఉరవకొండ పట్టణంలో చేనేత జౌళీ, రెవెన్యూ శాఖల ఉద్యోగులు సంయుక్తంగా ఇంటింటి విచారణ చేపట్టారు. చేతన జౌళీశాఖ జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ పి.వరప్రసాద్, ఉరవకొండ తహశీల్దార్ మహబూబ్ బాషా ఆధ్వర్యంలో చేనేత జౌళీశాఖ అసిస్టెంట్ డెవలప్‌మెంట్ ఆఫీసర్లు పూల శ్రీనివాసులు, పి.మురళీమోహన్, బి.హరిప్రసాద్‌రెడ్డి, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ టి.రామకృష్ణ నేతృత్వంలో నాలుగు బృందాలు పట్టణంలోని చేనేతలు అధికంగా ఉన్న ఇందిరానగర్, చౌడేశ్వరి కాలనీ, లక్ష్మీనరసింహా కాలనీ, 11, 1వ వార్డు తదితర ప్రాంతాల్లో చేనేత కార్మికుల ఇళ్లకు వెళ్లి మగ్గాలను పరిశీలించి నష్టాన్ని అంచనా వేసి నివేదికను తయారు చేశారు. ఈ సందర్భంగా చేనేత జౌళీశాఖ ఏడీ పి.వరప్రసాద్ 'ప్రభాతవార్త'తో ఫోన్‌లో మాట్లాడుతూ ప్రభుత్వ జీవో మేరకు మగ్గం దెబ్బతిన్నా, మగ్గం సామాన్లు దెబ్బతిన్నా జాబీలు, జాకార్డులు దెబ్బతిన్నా 10వేల రూపాయల వంతున, ముడి సరుకులు, నూలు, సిల్కు, డైస్, కెమికల్స్, నేసిన చీరలు దెబ్బతిన్నా 5వేల రూపాయల వంతున పరిహారం వస్తుందన్నారు. మగ్గం గుంతల్లోకి నీటి ఊటతో పని దెబ్బతింటే ఎలాంటి పరిహారం అందదని స్పష్టం చేశారు. విచారణ నివేదిక వచ్చిన తరువాత కేటగిరిలా వారిగా నష్టాన్ని అంచనా వేయడం జరుగుతుందని వివరించారు. కాగా నష్ట అంచనా విచారణను తహశీల్దార్ ఎస్.మహబూబ్‌బాషా దగ్గరుండి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు టి.పెన్నహోబిలేసు, ఎ.కృష్ణవేణి, డి.షేక్షావలి, నారాయణస్వామి, బి.రాదమ్మ, నాగన్న, పి.సంధ్య, ఎం.వెంకటనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారిలో ఆటోను ఢీకొన్న డ్రైవింగ్ స్కూల్ కారు

### -10 మంది మహిళా కూలీలకు తీవ్ర గాయాలు, ముగ్గురు జిల్లా కేంద్రానికి తరలింపు -అనంతపురం-బళ్లారి 42వ నంబర్ జాతీయ రహదారి చిన్నముష్టూరువద్ద ప్రమాదం

**ఉరవకొండ, అక్టోబర్ 28 ప్రభాతార్త**



కారు ఢీకొనడంతో దెబ్బతిన్న ఆటో



ప్రమాదంలో దెబ్బతిన్న కారు



ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న మహిళా కూలీల దృశ్యాలు







గాయపడిన ఆటో డ్రైవర్ చిన్నా

మండల పరిధిలోని చిన్నముష్టూరు గ్రామంవద్ద అనంతపురం–బళ్లారి 42వ నంబర్ జాతీయ రహదారిలో మంగళవారం ఉదయం ఆటోను ఎదురుగా వస్తున్న డ్రైవింగ్ స్కూల్‌కు చెందిన కారు ఢీకొట్టడంతో ఆటోలో ప్రమాణిస్తున్న 10 మహిళా కూలీలు తీవ్రంగా గాయపడ్డారు. ఇందులో ముగ్గురి పరిస్థితి ఆందోళనకరంగా ఉండటంతో జిల్లా కేంద్ర ఆసుపత్రికి తరలించారు. పోలీసులు, బాధితుల ద్వారా తెలిసిన మేరకు వివరాల్లో వెళితే...పట్టణంలోని వివిధ వార్డులకు చెందిన మహిళా కూలీలు మండల పరిధిలోని చిన్నముష్టూరు గ్రామంలో వేరుశెనగ పంట కోతలకై ఆటోలో బయలు దేరారు. వారు ప్రయాణిస్తున్న ఆటో హంద్రీనీవా ప్రధాన కాలువ దాటి చిన్నముష్టూరు గ్రామ సమీపంలోకి చేరుకోగానే ఎదురుగా వేగంగా వచ్చిన డ్రైవింగ్ స్కూల్‌కు చెందిన కారు బలంగా ఢీకొంది, దీంతో ఆటో ఒక్కసారిగా గాల్లోకిఎగిరి పల్టీలుకొట్టింది. అందులోప్రయాణిస్తున్న తేజస్విని, హేమలత, చిట్టెమ్మ, జయమ్మ, ఎర్రమ్మ, మనెమ్మ, సువర్ణ, శ్యామల, సావిత్రితోపాటు డ్రైవర్ చిన్న తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను ఇతర ఆటోల్లో ఉరవకొండ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఇక్కడ ప్రాథమిక చికిత్సఅనంతరం తీవ్రంగాగాయపడిన ముగ్గురు మహిళా కూలీలను ప్రైవేటు అంబులెన్సులలో వైద్యులు సూచనలమేరకు మెరుగైనచికిత్సకై జిల్లాకేంద్ర ఆసుపత్రికి తరలించారు. ఘటనపై పోలీసులుదర్యాప్తు చేస్తున్నారు.

## ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులందరికీ టెట్ నుంచి మినహాయింపు నివ్వాలి

**పుట్టపర్తి టౌన్, అక్టోబర్ 28, ప్రభాతవార్త**



ఎమ్మెల్సీ కల్పలతకు వినతి పత్రం అందజేస్తున్న ఉపాధ్యాయులు

ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులందరికి టెట్ నుండి మినహాయింపు ఇచ్చే విధంగా ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకువచ్చి ఉపాధ్యాయులకు ఉపశమనం కలిగించాలని ఉపాధ్యాయ శాసనమండలి సభ్యురాలు శ్రీమతి కల్పలత కి వైఎస్ఆర్టిపి సత్య సాయి జిల్లా అధ్యక్షులు పి వి రమణారెడ్డి,పుట్టపర్తి మండల అధ్యక్షులు సుబ్బారెడ్డి ఆమెకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న పలు సమస్యలు ఆమెకు వివరించారు. యాప్ ల భారం,మూల్యాంకన పుస్తకాల భారం, బోధనేతర పనులు,ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ తదితర అంశాల నుంచి మినహాయింపు నివ్వాలని కోరమన్నారు. అంతే కాకుండా కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాక పూర్వం ఇచ్చిన ఎన్నికల హామీలను తక్షణం అమలు చేయాలని పిఆర్సి కమిటీ, ఐ ఆర్ పెండింగ్ బకాయిలు విడుదల తదితర అంశాలను ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకురావాలని కోరడం జరిగిందన్నారు. ఎమ్మెల్సీ కల్పలత స్పందిస్తూ ఖచ్చితంగా ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకువచ్చి ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, మండలిలో సహచర సభ్యులతో కలసి అన్ని సమస్యల పరిష్కారానికి ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చారన్నారు.

## మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటిసంతకాలు



సంతకాలు చేస్తున్న ప్రజల దృశ్యం

అమరాపురం అక్టోబర్ 28 ప్రభాతవార్త

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం మెడికల్ కళాశాలలో ప్రైవేటీకరణ చేస్తూ ఉండడంతో దీనికి వ్యతిరేకంగా వైకాపా అధినేత జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ప్రజల మధ్యకు తీసుకెళుతున్నట్లు మడకశిర నియోజకవర్గ సమన్వయకర్త ఈరలక్కప్ప, రాష్ట్ర బీసీ విభాగపు ఉపాధ్యక్షులు హలుకూరుకాంతరాజు, రాష్ట్ర వైకాపా సంయుక్త కార్యదర్శి అమరాపురం సర్పంచ్ వాగేష్ లు పేర్కొన్నారు. మండల పరిధిలోని నిద్రగట్ట గ్రామం నందు మంగళవారం మెడికల్ కళాశాలల



ప్రచారం నిర్వహిస్తున్న దృశ్యం

ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ మరియు రచ్చబండ కార్యక్రమాన్ని వైకాపా మండల కన్వీనర్ త్రిలోక్నాథ్,అమరాపురం ఎంపీపీ ఈరన్నల సమక్షంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వైకాపా ముఖ్య నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి వైకాపా నాయకులు కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయించడం మరియు వైకాపా ప్రభుత్వ హయాంలో ఏర్పాటు చేసిన ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేయడానికి పూనుకోవడం చాలా దారుణం అన్నారు. ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఉద్దేశంతో రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. అనంతరం పార్టీ బలోపేతం పై నాయకులకు కార్యకర్తలకు వివరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఐటీ వింగ్ గొల్లమారనపల్లి చిత్తయ్య, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఉప్పార్లపల్లి శివన్న, ఎంపీటీసీ ధనుంజయ, సీనియర్ వైకాపా నాయకులు పేలుబండ ప్రసాద్, ఏ నారాయణ, ఆటో తిప్పయ్య, యంజారప్ప, మాజీ డీలర్ రంగనాథ్, నిద్రగట్టపంచాయతీ సీనియర్ నాయకులు ఈరన్న, నటరాజు ,మంజునాథ్, మల్లికార్జున ,రామకృష్ణారెడ్డి డీలర్ శివలింగప్ప,నాగరాజు, భీమరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సిస్టర్ నివేదిత జయంతి వేడుకలు

ధర్మవరంటౌన్, అక్టోబరు 28 ప్రభాతవార్త

సిస్టర్ నివేదిత 158వ జయంతి వేడుకలను ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో అధ్యాపకులు, విద్యార్థినిలు మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రాంగణంలో కేక్కట్ చేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ వనితావాణి మాట్లాడుతూ... సిస్టర్ నివేదిత 17 సంవత్సరాల వయస్సులో ఉపాధ్యాయ వృత్తి చేపట్టిందన్నారు. బాలికల విద్యకోసం తనవంతుగాప్రోత్సాహం అందించిందన్నారు. అదేవిధంగా సిస్టర్ నివేదిత స్వామివివేకానంద శిష్యురాలిగా కూడా పనిచేసిం దన్నారు. ఆమె మన దేశానికి చేసిన సేవల గురించి గుర్తుకు చేసుకుని కొనియాడారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు పాల్గొన్నారు.

## వైభవంగా మారికాంబ దేవి నూతన విగ్రహ ప్రతిష్టాపన

అమరాపురం అక్టోబర్ 28 ప్రభాతవార్త



విశేష పూజల్లో పాల్గొన్న దృశ్యం

మండల పరిధిలో వీరాపురం గ్రామం నందు శ్రీ మారికాంబ దేవి నూతన విగ్రహ ప్రతిష్టాపనకార్యక్రమం మంగళవారం గ్రామ పెద్దలు ప్రజల సమక్షం లో ఆలయ అర్చకులు విశేష పూజలు నిర్వ హించి ప్రతిష్టాపన గావించారు. ఈ సందర్భంగా గ్రామంలోని మహిళలు జ్యోతుల ఉత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైకాపా రాష్ట్ర సంయుక్త కార్యదర్శి అమరాపురం సర్పంచ్ వాగేష్, శివకుమార్ గౌడ్, ఎంపీటీసీ ధనుంజయ, సుహాస్ యంజారప్ప తదితరులు పాల్గొని విశేష పూజలు నిర్వహించారు. అదేవిధంగా రాష్ట్ర వైకాపా బీసీ విభాగపు ఉపాధ్యక్షుడు హలుకూరు కాంతరాజు, కన్వీనర్ త్రి లోక్నాథ్, సీనియర్ నాయకులు ప్రసాద్ ,నారాయణ, ఆటో తిప్పయ్య, ఉప్పార్లపల్లి శివన్న తదితరులు పాల్గొన్నారు. టిడిపి సీనియర్ నాయకులు మాజీ జెడ్పిటిసి నరసింహమూర్తి తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.సందర్భంగా విచ్చేసిన ప్రముఖులకు ఆలయ కమిటీ మరియు గ్రామ పెద్దలు ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గౌడ రామన్న, గొంచి కార ఈరన్న, గ్రామ పెద్దలు సిద్ధప్ప, లక్ష్మన్న, ఉప సర్పంచ్ సిద్ధేశ్వర, ఈశ్వరప్ప, సుబ్బరాజు, శ్రీనివాస్, తిప్పే స్వామి, సిద్ధేశ్వర, శివన్న తదితరులు పాల్గొన్నారు. గ్రామ ప్రజల సమక్షంలో విచ్చేసిన భక్తులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వీరాపురం గ్రామస్తులు మరియు చుట్టుప్రక్కల గ్రామస్తులు పాల్గొని అమ్మవారి ప్రతిష్టాపన కార్యక్రమాన్ని తిలకించారు

## ప్రమాదంలో పడుతున్న యువత భవిష్యత్తు

ధర్మవరంటౌన్, అక్టోబరు 28 ప్రభాతవార్త



విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న ఏఐవైఎఫ్ రాష్ట్ర ఆర్గనైజర్ సెక్రటరీ సంతోష్ కుమార్

యువత భవిష్యత్తు ప్రమాదంలోకి నెట్టేయబడుతోందని ఏఐవైఎఫ్ రాష్ట్ర ఆర్గనైజర్ సెక్రటరీ సంతోష్ కుమార్ పేర్కొన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... విద్యార్థులు, నిరుద్యోగయువత మత్తు వ్యసనాల బారిన పడుతున్నారన్నారు. గంజయి, డ్రగ్స్, మద్యంకు బానిసై చదువులు మానేసి జీవితలను నాశనం చేసుకుంటున్నారన్నారు.పుట్టపర్తి సూపర్ స్పెషాలిటీ పరిసరాల్లో దాదాపు 30కిపైగా లాడ్జిలు ఉన్నాయన్నారు. వీటిలో చాలా సీసీకెమరాలు లేవని, పోలీసుల పర్యవేక్షణ లేదన్నారు. గంజాయిమత్తులోయువత లాడ్జీలకు వస్తున్నారన్నారు. చీకటి ఒప్పందాల రూపంలో అనైతిక కార్యకలా పాలు కొనసాగుతున్నాయన్నారు. పోలీసులు ఒకరిద్దరిపై కేసులు నమోదు చేసి చేతులు దులుపుకుంటున్నారని విమర్శించారు. గంజాయి నియంత్రణకు ప్రత్యేక రాష్ట్ర టాస్క్ ఫోర్స్ ను ఏర్పాటుచేయాలని, సాగు, రవాణా, విక్రయాలపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లాకార్యదర్శి సకలరాజ, జిల్లా ఆర్గనైజర్ సెక్రటరీ కమల్ బాషాపాల్గొన్నారు.

## పొలాల్లో వర్షపునీరు నిలబడకుండా కాలువలు ఏర్పాటు చేసుకోండి

-పంటలను పరిశీలించిన రేకులకుంట పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు, ఏడీఏ, ఏవోలు -మొక్కలు కోలుకోవడానికి 2శాతం యూరియా ద్రావణం పిచికారికై సూచనలు

ఉరవకొండ, అక్టోబర్ 28 ప్రభాతవార్త



చిన్నముష్టూరులో వేరుశెనగ పంటను పరిశీలిస్తున్న రేకులకుంట శాస్త్రవేత్తలు డా॥జి.నారాయణస్వామి, డా॥ఆర్.నసింహులు, డా॥లక్ష్మి కళ్యాణి, ఏడీఏ ఎస్.సత్యనారాయణ

మరో మూడు రోజులపాటు తుఫాన్ ప్రభావంతో వర్షాలు కురవనుండటంతో పంట పొలాల్లో నీరు నిలబడకుండా రైతులు చిన్నపాటి కాలువలు ఏర్పాటు చేసుకొని నీటిని బయటకు



రైతులకు సూచనలిస్తున్న శాస్త్రవేత్తలు, ఏడీఏ

పంపించాలని రేకుల కుంట వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు డాక్టర్ జి.నారాయణస్వామి, డాక్టర్ ఆర్.నరసింహులు, డా॥లక్ష్మి కళ్యాణి, ఉరవకొడ ఏడీఏ ఎస్.సత్యనారాయణ, ఏవోలు బి.రామకృష్ణుడు, పెన్నయ్య రైతులకు సూచించారు. మంగళవారం వారు డివిజనలోని ఉరవకొండ మండలం చిన్నముష్టూరు, పెద్దముష్టూరు. మోపిడి, వజ్రకరూరు మండలంలోని పీసీ ప్యాపిలి, రాగులపాడు, విడపనకల్లు మండలంలోని ఉండబండ, పాల్తూరు గ్రామాల్లో వివిధ పంటలను పరిశీలించి తుఫాన్ ముందస్తు మెలకువలను తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సోమవారం రాత్రి కురిసిన వర్షం డివిజన్లో 83.4 మిల్లీ మీటర్లుగా నమోదు అయిందని దీనివల్ల లోతట్టు ప్రాంతాల్లో నీళ్ల నిలబడి కొన్ని పంటలు దెబ్బతిన్నాయన్నారు. ముఖ్యంగా పప్పుశెనగ, కంది, ఉలవ, వేరుశెనగ, మిరప పంటల్లో అక్కడక్కడ నీళ్ల నిలబడిందన్నారు. వర్షపు నీటిని బయటకు పంపించిన తరువాత మొక్కలు కోలుకోవడానికి 2శాతం యూరియా ద్రావణం (20 గ్రాములు యూరియా) ఒక లీటరు నీటిలో కలిపి పంటపై పిచికారి చేసుకోవాలన్నారు. ఒకటి రెండు రోజుల తరువాత తేమ ఆరిపోయేలా చేయడానికి గొర్రుతో అంతర సేద్యం చేసుకున్నట్లతే వేరు వ్యవస్థకు గాలి బాగా వ్యాపించి మొక్కలు త్వరలో కోలుకుంటాయన్నారు. వేరుశెనగ పంట కోత దశలో ఉన్నా తుఫాన్ ప్రభావం మరో మూడు రోజులు ఉంటుంది కాబట్టి ఎండ పడేంత వరకు కోతలు పెట్టుకోవద్దని సూచించారు. కంది పంట డివిజన్లో అధికంగా సాగైందని పంట ఇప్పుడు మొగ్గ, కాయ దశలో ఉందని వర్షాలకు పూత రాలిపోవడం సర్వసాధారణమని నివారించుకోవడానికి పోషక లోపాలు సరిచేయడానికి 19-19-19 ఐదు గ్రాములు ఒక లీటరు నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు కైలాష్, వెంకటనారాయణ, రైతు సేవా కేంద్రాల సిబ్బంది గిరీష్కుమార్రెడ్డి, మీనాక్షి, వీఆర్వో అరుణ పాల్గొన్నారు.

## కరకముక్కలలో పశువులకు ఉచిత గర్భకోశ వ్యాధి చికిత్సా శిబిరం

-92 పశువులకు గర్భకోశ చికిత్సలు, మందుల పంపిణీ

-హాజరైన డీఎల్డీఏ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ డాక్టర్ జి.వెంకటేష్

ఉరవకొండ, అక్టోబర్ 28 ప్రభాతవార్త



వైద్య శిబిరంలో మాట్లాడుతున్న డీఎల్డీఏ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ డాక్టర్ జి.వెంకటేష్

పశుసంవర్ధకశాఖ ఉరవకొండ డివిజన్ లోని విడపనకల్లు మండలం కరకముక్కల గ్రామంలో మంగళవారం రాష్ట్రీయ గోకుల్ మిషన్, జిల్లా పశుగణాభివృద్ధి సంఘం, పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో పశువులకు



పశువులకు వైద్యం అందిస్తున్న దృశ్యం

ఉచిత గర్భకోశ వ్యాధి చికిత్సా శిబిరం జరుగగా మంచి స్పందన కనిపించింది. వైద్య శిబిరానికి జిల్లా పశు గణాభివృద్ధి సంఘం కార్యనిర్వహణ అధికారి డాక్టర్ జి.వెంకటేష్, శింగనమల ప్రాంతీయ పశువైద్యశాఖ సహాయ సంచాలకులు డాక్టర్ పద్మనాభం హాజరుకాగా ఉరవకొండ పశు వైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ పెద్దన్న, డీఎల్డీఏ పశు వైద్యులు డాక్టర్ శ్రీకాంత్, విడపనకల్లు వైద్యులు డాక్టర్ నవీన్ బృందం 92 పశువులకు గర్భకోశ పరీక్షలు నిర్వహించి చికిత్స అందించి మందులను పంపిణీ చేశారు. గోమార్లు, పిడుదులతో బాధపడుతున్న పశువులపై ఉచితంగా పిడుదుల మందును పిచికారి చేశారు. వైద్య శిబిరంలో అధికారులు మాట్లాడుతూ ఏడాదికి ఒక దూడ పుట్టాలంటే పాడి పశువు ఈనిన 45 రోజుల నుండి ఎద సూది వేయించాలని సూచించారు. పెయ్య దూడలు మాత్రమే పుట్టే వీర్యంను ప్రభుత్వం ఉచితంగా అందిస్తోందని వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పారా స్టాఫ్ ప్రత్యుష, రమేష్, సుధాకర్, భార్గవి, రాజశేఖర్, చిదానంద, సుమలత, మహేష్, అమృనాయక్, రూపేష్, నాగప్ప, గోపాలమిత్రలు, సిబ్బంది పాల్గొన్నారు.

## భారీ వర్షాలకు నష్టపోయిన రైతులను అన్నివిధాల ఆదుకోవాలి

-మండల మహాసభలో ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎన్.మధుసూదన్

ఉరవకొండ, అక్టోబర్ 28 ప్రభాతవార్త



గవిమఠం ప్రాంగణంలో జరిగిన రైతు సంఘం మండల మహాసభ దృశ్యం

తుఫాన్ ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షాలకు నష్టపోయిన రైతులను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.మధుసూదన్, కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎ.రంగారెడ్డి డిమాండ్ చేశారు. పట్టణంలోని గవిమఠ ప్రాంగణంలో ఏపీ రైతు సంఘం మండల మహాసభ జరుగగా వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధిక వర్షాల కారణంగా రబీలో సాగులోవున్న పప్పుశెనగ, బోరు, బావుల కింద సాగులోవున్న వేరుశెనగ తదితర పంటలకు నష్టం వాటిల్లిందన్నారు. అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి నష్టాన్ని అంచనా వేయాలని కోరారు. చిన్నముష్టూరువద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన కూలీలకు మెరుగైన వైద్యం అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

**నూతన కమిటీ ఎన్నిక:** ఏపీ రైతు సంఘం నూతన మండల కమిటీను ఎన్నుకున్నారు. కమిటీ గౌరవాధ్యక్షులుగా బి.జ్ఞానమూర్తి, అధ్యక్షులుగా కె.సిద్దప్ప, కార్యదర్శిగా జి.శీనప్ప, కమిటీ సభ్యులుగా గోవిందప్ప, శ్రీరాములు, వీరాంజినేయులు, రామాంజినేయులు, మహబూబ్, మురళీ, రవికుమార్ను ఎన్నుకున్నారు.

## ఎంపీడీవో బి.వి.రవిప్రసాద్ను సన్మానించిన పంచాయతీ కార్యదర్శులు

-ఎంపీడీవోల సంఘం జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైనందుకు శుభాకాంక్షలు

ఉరవకొండ, అక్టోబర్ 28 ప్రభాతవార్త



ఎంపీడీవోల సంఘం జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన ఉరవకొండ ఎంపీడీవో బి.వి.రవిప్రసాద్ను సన్మానిస్తున్న దృశ్యం

ఉరవకొండ ఎంపీడీవో బి.వి.రవిప్రసాద్ను మండలంలోని పంచాయతీ కార్యదర్శులు మంగళవారం ఘనంగా సన్మానించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశ భవనంలో జరిగిన కార్యక్రమంలో వారు ఎంపీడీవోకు షాలువాకప్పి పూలమాలతో సన్మానించి ఎంపీడీవోల సంఘం జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైనందుకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో సతీష్కుమార్, ఏవో శంకర, సీనియర్ సహాయకులు కృష్ణనాయక్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## 31న అనంతపురంలో జరిగే ఓ.సి యువగర్జనను జయప్రదం చేయండి

-ఓ.సి.వి.ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుర్రా జయవర్ధన్రెడ్డి, ఉపాధ్యక్షులు మంజునాధచౌదరి

ఉరవకొండ, అక్టోబర్ 28 ప్రభాతవార్త



ఓ.సి.విద్యార్థి యువగర్జన కరపత్రాలు విడుదల చేస్తున్న దృశ్యం

జిల్లా కేంద్రం అనంతపురంలోని లలితకళా పరిషత్ లో ఈనెల 31వ తేదీన ఓ.సి సంక్షేమ సంఘం (విద్యార్థి, యువజన విభాగం) ఆధ్వర్యంలో జరిగే ఓ.సి విద్యార్థి యువగర్జనను జయప్రదం చేయాలని ఓ.సి.వి.ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుర్రా జయవర్ధన్రెడ్డి, ఉపాధ్యక్షులు మంజునాథచౌదరి పిలుపునిచ్చారు. పట్టణంలోని స్థానిక ఆర్అండ్బీ అతిథిగృహం ఆవరణంలో మంగళవారం వారు ఓ.సి విద్యార్థి యువగర్జన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అగ్రవర్ణాల్లోనూ పేదలు ఉన్నారని వారికి విద్యా, ఉద్యోగ, సంక్షేమ రంగాల్లో చాలా అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తూ రాజకీయ పార్టీలు ఓసీలను పూర్తిగా విస్మరిస్తున్నారని వాపోయారు. జాతీయ స్థాయిలో ఓ.సి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, టెట్ పరీక్షల్లో ఓ.సిలకు అర్హత మార్కులు 90 నుంచి 70కు తగ్గించాలని, ప్రతి మండలానికి ఓ.సి సంక్షేమ హాస్టల్ను నిర్మించాలని, పోటీ పరీక్షలకు హాజరయ్యే ఓ.సి అభ్యర్థులందరికీ వయో పరిమితి పెంచాలని, ఓ.సి యువతకు ఉపాధి కోసం రాయితీ రుణాలు అందించాలని, అర్హులైన ప్రతి ఓ.సి అభ్యర్థులకు ఇడబ్ల్యూఎస్ సర్టిఫికేట్లను మంజూరు చేయాలని, ప్రతి నిరుపేద ఓ.సి విద్యార్థికి 10శాతం సీట్లు కార్పొరేట్, ప్రైవేటు విద్యాసంస్థల్లో ఉచితంగా కేటాయించేలా చట్టం తేవాలని విద్యార్థి యువగర్జన ద్వారా ప్రభుత్వాలను డిమాండ్ చేయనున్నామన్నారు. గర్జనకు ఓ.సి విద్యార్థులందరూ తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు కేతిరెడ్డి ఓబిరెడ్డి, ఎర్రిస్వామిరెడ్డి, తిమ్మారెడ్డి, రామచంద్రారెడ్డి, శంకర్రెడ్డి, సురేంధర్, ఎర్రినాథ్రెడ్డి, చంద్ర, భరత్ తదితరులు పాల్గొన్నారు.

## కుర్చీలు విరాళంగా అందించిన దాతకు సన్మానం

అమరాపురం అక్టోబర్ 28 ప్రభాతవార్త



సత్కరిస్తున్న దృశ్యం

అమరాపురం తహసిల్దార్ కార్యాలయం నందు కుర్చీలను కార్యాలయానికి విరాళంగా అందించిన అమరాపురం తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు ఎన్.యోగేష్ను తహసిల్దార్ లక్ష్మీనరసింహం, రెవిన్యూ ఇన్స్పెక్టర్ విన్సెంట్పాల్లు మంగళవా రం శాలువా పూలమాలలతో సత్కరించారు. తహసిల్దార్ కార్యాలయంలో విచ్చేసిన ప్రజలకు కూర్చోవడానికి తన వంతు విరాళంగా 10 కుర్చీలను యోగేష్ అందజేయడం పట్ల తహసిల్దార్ మరియు కార్యాలయ సిబ్బంది అభినందించారు. సీనియర్ అసిస్టెంట్ రజత కుమారి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యాసంస్థల సమన్వయంతో ఐక్యతా యాత్ర విజయవంతం చేయండి

ధర్మవరంటౌన్, అక్టోబరు 28 ప్రభాతవార్త



విద్యాసంస్థలతో మాట్లాడుతున్న బిజెపి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీశ్ బాబు

ఉక్కుమనిషి జాతీయ ఐక్యతకు ప్రతీకఅయిన సర్దార్ వల్లబాయి పటేల్ 150 జయంతి సందర్భంగా దేశవ్యాప్తంగా నిర్వహించే ఐక్యతా యాత్రను విజయవంతం చేయాలని బీజేపీ నియోజకవర్గ ఇన్చార్జ్ హరీశ్ బాబు పిలుపునిచ్చారు. స్థానిక ఎన్డీఏ కార్యాలయంలో పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యాసంస్థల యాజమాన్యాలతో మంగళవారం రాత్రి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా హరీశ్ బాబు మాట్లాడుతూ.. సర్దార్ వల్లబాయ్ పటేల్ భారతదేశాన్ని ఏకతా బంధంతో కట్టిపడేసిన మహానేత ఆయన జయంతి సందర్భంగా నిర్వహించే ఐక్యతా యాత్రలో విద్యార్థులు, ఉపాధ్యాయులు. ఉద్యోగులు, వ్యాపారవేత్తలు, సామాజిక సంస్థలు ఐక్యమత్యంతో పాల్గొని దేశభక్తి భావనను ప్రదర్శించాలన్నారు. యువతలో దేశభక్తిని, ఐకృతా స్పూర్తిని పెంపొందించేలా చేయాలని సూచించారు.

## లారీ కిందపడి చేనేత కార్మికుడికి తీవ్రగాయాలు

ధర్మవరంటౌన్, అక్టోబరు 28 ప్రభాతవార్త



లారి కిందపడి తీవ్రంగా గాయపడిన చేనేత కార్మికుడు

పట్టణంలోని ఎన్టీఆర్ సర్కిల్లో లారీ కింద పడి ఓ వ్యక్తి తీవ్రంగా గాయపడిన సంఘటన మంగళవారం రాత్రి జరిగింది. వన్ టౌన్ పోలీసులు తెలిపిన వివరాల మేరకు..పట్టణంలోని సాయినగర్ కు చెందిన చేనేత కార్మికుడు నాగముని శివానగర్ కు ద్విచక్రవాహనంలో పనినిమిత్తం వెళ్లి తిరిగి వస్తుండగా ఎన్టీఆర్ సర్కిల్లోకి రాగానే బత్తలపల్లి వైపుకు వెళ్లే లారీ ఢీకొట్టింది. దీంతో నాగముని కిందకు పడగానే లారీ వెనుక చక్రం కాలిపై వెళ్లడంతో నుజ్జునుజైంది. లారీ డ్రైవర్ లారీని నిలబెట్టకుండా వెళ్లిపోయినట్టు స్థానికులు తెలిపారు. స్థానికులు గాయపడిన నాగమునిని స్థానిక ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అక్కడ ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం అనంతపురం ఆస్పత్రికి తరలించారు. వన్ టౌన్ పోలీసులు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## ఏఆర్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

పుట్టపర్తి, అక్టోబర్ 28, ప్రభాతవార్త



రక్తదానం శిబిరం దృశ్యం

పోలీస్ అమర వీరుల సంస్మరణ వారోత్సవాలను పురస్కరించుకొని శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయం ఆవరణంలో ఏఆర్ జిల్లా పోలీస్ శాఖ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఏఆర్ డీఎస్పీ శ్రీనివాసులు, ఆర్ ఐ లు వలి, మహేష్, రవికుమార్ లు ఈ రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. రెడ్ క్రాస్ సొసైటీ , హిందూపురం బ్లడ్ బ్యాంక్ సెంటర్ వారి సహకారంతో ఈ రక్తదాన శిబిరం నిర్వహించారు. ఇందులో పోలీస్ సిబ్బంది, సంస్కృతి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా డిఎస్పీ శ్రీనివాసులు మాట్లాడుతూ పోలీస్ అమరవీరుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ ఈ రక్తదాన శిబిరం కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈరక్తదాన శిబిరాన్ని సమీక్షించి పోలీసుఆధ్వర్యంలో చేపట్టిన ఈకార్యక్రమం ఎంతో హర్షనీయ మన్నారు. ప్రతి ఒక్కరు రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని డి.ఎస్.పి పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో డీఎస్పీతోపాటు, ఎస్బిసిఐ వెంకటేశ్వర్లు, ఆర్ఐలు వలి,మహేష్, రవికుమార్, రెడ్ క్రాస్ సొసైటీ సెక్రటరీ విశ్వనాథ్ ట్రెజరర్ శివ శంకర్రెడ్డి, మల్లికార్జున, డాక్టర్లు ప్రణయ్, రిషిత, ఆర్ఎస్ఐలు వీరన్న,వెంకటేశ్వర్లు, ప్రదీప్ సింగ్, ప్రసాద్, కోఆర్డినేటర్ రమేష్ హిందూపురం బ్లడ్ బ్యాంక్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## రెగ్యులర్ తహశీల్దార్ను వెంటనే నియమించండి

-చిలమత్తూరు తహశీల్దార్ కార్యాలయం ముందు సిపిఎం ధర్నా

చిలమత్తూరు, అక్టోబర్ 28 ప్రభాతవార్త



వినతిపత్రం అందచేస్తున్న సిపిఎం నాయకులు

చిలమత్తూరు మండలానికి రెగ్యులర్ తహశీల్దార్, ఎంపిడిఒ, సబ్ రిజిస్ట్రార్లను వెంటనే నియమించాలని, అన్ని పంచాయతీలకు విఆర్ఒలు, రెండు ఆర్ఐ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో చిలమత్తూరు తహశీల్దార్ కార్యాలయం ముందు మంగళవారం ధర్నా నిర్వహించారు. అనంతరం డిప్యూటీ తహశీల్దార్కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఫిరంగి ప్రవీణ్కుమార్ మాట్లాడుతూ ప్రజల సమస్యల పట్ల కూటమి ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్య ధోరణి ప్రదర్శిస్తోందని విమర్శించారు. భూసంబంధిత సమస్యలు, రెవెన్యూ సేవలు నెలల తరబడి పెండింగ్లో ఉన్నాయని, 1బి తహశీల్దార్ లాగిన్లోకి వచ్చినా కూడా రిజెక్ట్ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు ప్రజల సమస్యల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండగా కూటమి ప్రభుత్వం మౌనం వహించడం బాధాకరమని పేర్కొన్నారు. టేకులోడు భూముల్లో జరిగిన అవకతవకలను విచారించాలని, నచ్చనివారిని డిప్యూటేషన్ పేరుతో మార్చడం మానుకోవాలని డిమాండ్ చేశారు. మండలంలో భూసంబంధిత సమస్యలు కుప్పలుగా పేరుకుపోయాయని, ప్రజలకు న్యాయం చేయాలంటే రెగ్యులర్ తహశీల్దార్, ఎంపిడిఒ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని సిపిఎం నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు రామచంద్ర, కోడూరు పంచాయతీ సిపిఎం నాయకులు రమేష్, మంజునాథ్, భూమరెడ్డి, నరసింహ, అశ్వత్థరెడ్డి, నారాయణప్ప, నాగరాజు, గోపాలప్ప, షామీ, రాజీయమ్మ, నాగమణి, రాధిక, ముబీనా, పాల్గొన్నారు.

## నిధుల సమీకరణపై కార్యదర్శులకు శిక్షణ

లేపాక్షి, అక్టోబర్ 28 ప్రభాతవార్త



శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు

మండలంలోని పంచాయతీ కార్యదర్శులకు పంచాయతీల అభివృద్ధికి అవసరమైన నిధులను సేకరించినందుకు రెండు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని మంగళవారం ఎంపిడిఓ నరసింహమూర్తి, ఇన్చార్జ్ ఎంపిడిఓ నాగరాజులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంచాయతీ అభివృద్ధికి కార్యదర్శులు నిధులను సేకరించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. గ్రామాల్లో రైతులను ప్రజలను చైతన్యపరిచి ఇంటి గుత్తలు, నీటి పన్నులను వసూలు చేయాలన్నారు. ప్రజలు పంచాయతీకి కట్టే ప్రతి పైసా గ్రామ అభివృద్ధికే అని వారికి తెలపాలన్నారు. ప్రజలు, రైతులతో మమేకమై కార్యదర్శి, సచివాలయ సిబ్బంది పంచాయతీల అభివృద్ధికి నిధులను సమీకరించేందుకు అవసరమైన శిక్షణ కార్యక్రమాన్ని ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు క్రీడా విభాగంలో ఉజ్జ్వల భవిష్యత్తు -మున్సిపల్ కమీషనర్

గుత్తి, అక్టోబర్ 28 ప్రభాతవార్త



బహుమతులు అందజేస్తున్న దృశ్యం

విద్యార్థులకు విద్యావరంగానే కాకుండా క్రీడా విభాగంలో సైతం ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని మున్సిపల్ కమీషనర్ జబ్బార్ మియా పేర్కొన్నారు. స్థానిక ఎంఎస్ ఫుట్బాల్ క్రీడామైదానంలో జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న మండల స్థాయి క్రీడా పోటీలు మంగళవారం ముగిశాయి. ఈ సందర్భంగా అథ్లెటిక్స్ షాట్ పుట్, లాంగ్ రేస్, తదితర విభాగాలలో విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. అనంతరం విజేతలకు కమీషనర్ జబ్బార్మియా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్లు పుష్పరాజ్, శ్యామల, సరోజ, సుప్రీం, హెచ్ఎం ప్రేమ్కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజానీకానికి ఉచిత వైద్యం అందాలి - వైకాపా

గుత్తి, అక్టోబర్ 28 ప్రభాతవార్త



సంతకాలు సేకరిస్తున్న దృశ్యం

రాష్ట్రంలో పేద ప్రజానీకానికి ఉచితంగా వైద్య సేవలు అందాలని అప్పటి జగన్ ప్రభుత్వం ప్రారంభించిన వైద్య కళాశాలలను ప్రభుత్వం ప్రవేట్ పరం చేస్తోందని వైకాపా జిల్లా నాయకులు మంజునాథరెడ్డి, పార్టీ కన్వీనర్లు మధుసూదన్రెడ్డి, గంగరాజు, మాజీ జెడ్పిటిసి ప్రవీణ్కుమార్, మాజీ కన్వీనర్ గోవర్ధన్రెడ్డి, తదితరులు ఆరోపించారు. కోటి సంతకాల ఉద్యమంలో భాగంగా మంగళవారం మండలంలోని ఊబిచెర్ల, ధర్మాపురం, కరిడికొండ, వన్నెదొడ్డి, గ్రామాల్లో రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతోందని ఆరోపించారు, జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలే అధికార పార్టీకి గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కో ఆప్షన్ సభ్యుడు మైనుద్దీన్, కౌన్సిలర్ వరదరాజులు, మున్సిపల్ వింగ్ కన్వీనర్ షఫీ, జిల్లా నాయకులు గురుప్రసాద్యాదవ్, రంగస్వామి, బేడల వెంకటరాముడు, పాల్గొన్నారు.

